RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 14 పేజీలు - 08 శుక్రవారం 12 డిసెంబర్ 2025

## భారత జలాల్లోకి పాక్ బోటు.. స్వాధీనం చేసుకున్న కోస్ట్ గార్డ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** పాకిస్థాన్‌కు చెందిన బోటు భారత జలాల్లోకి ప్రవేశించింది. దీంతో కోస్ట్ గార్డ్ రంగంలోకి దిగింది. షిప్ ద్వారా అడ్డుకున్నది. పాక్ బోటును స్వాధీనం చేసుకున్నది. అందులో ఉన్న 11 మందిని అదుపులోకి తీసుకున్నది. గుజరాత్ తీరంలోని సముద్ర జలాల్లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 10న పాకిస్థాన్‌కు చెందిన మత్స్యకారుల పడవ భారత సముద్ర జలాల్లోకి ప్రవేశించింది. భారత తీర రక్షక దళం (ఐసీజీ) దీని గుర్తించింది. కోస్ట్ గార్డ్ సిబ్బంది ఒక నౌకలో అక్కడకు చేరుకున్నారు. పాక్ బోటును అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న 11 మంది పాక్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు కోసం జఖావ్ మెరైన్ పోలీసులకు వారిని అప్పగించినట్లు గుజరాత్ రక్షణ శాఖ పీఆర్వో వింగ్ కమాండర్ అభిషేక్ కుమార్ తివారీ తెలిపారు.కాగా, ఇండియన్ కోస్ట్ గార్డ్ కూడా దీనిని ధృవీకరించింది. అచంచలమైన అప్రమత్త, సముద్ర సరిహద్దులను రక్షించడానికి, అంతర్జాతీయ సముద్ర చట్టం పర్యవేక్షణలో భారత్ దృఢ సంకల్పాన్ని తమ చర్య ప్రతిబింబిస్తున్నట్లు పేర్కొంది. అవిశ్రాంత నిఘా, చురుకైన ఆపరేషన్ సముద్ర భద్రతా వ్యూహానికి పునాది అని వెల్లడించింది.

## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

వాణిజ్య సంబంధాలపై చర్చించినట్లు సమాచారం



2లో

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

- కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం




2లో

## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ భేటీ

- ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ
- మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం





**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలు దేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్11:** శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్. మిగతా2లో...

## ఆందోళనకరంగా అమిత్ షా తీరు

ఆయన భాష కూడా సరిగా లేదు: విపక్ష నేత రాహుల్ విమర్శలు



2లో

## గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- కెనడియన్ పెట్టుబడులపై చర్చ



**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్11:** కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తొందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ మిగతా2లో...




## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

- సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, మిగతా2లో...

## ఇండిగో బంపర్ ఆఫర్

ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు మిగతా2లో...

## అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



2లో



## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి

**తొలి అక్షరం/బెంగుళూరు,డిసెంబర్11:** భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం మిగతా2లో...

## తొలి విడతలో 90 శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది

కాంగ్రెస్ ఘన విజయంపై పిసిసి చీఫ్ హర్షం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్11:** రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత

మిగతా2లో...

# కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

# ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన తర్వాత.. ట్రంప్‌నకు మోదీ ఫోన్ చేయడంపై సర్వత్రా ఆసక్తి రేపుతోంది. భారత్-అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రపంచ పరిణామాలపై ట్రంప్‌తో మోదీ మాట్లాడినట్టు సమాచారం. అలాగే ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై కూడా ఇరు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. వ్యాపారం, సాంకేతికత, రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై సంభాషణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ముగిసిన రోజుల వ్యవధిలోనే మోదీ ట్రంప్‌తో ఫోన్ చేసి మాట్లాడటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

# నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' పక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశిరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించా రు. రాష్ట్ర పతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పా ట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందో బస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బం దితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయా లని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశిం చారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాల ని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరా ల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమి ంచాల ని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవ త్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అఠ. ప్రియా ంక,ప్రొటోకాల్‌డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అంకితమైన నేత ప్రణబ్ ముఖర్జీ

● జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు.'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు.అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందు బాటులోకి వస్తాయని వెల్లడించారు. విశాఖ పట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపా యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈ వోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నా లజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డి హైదర్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభా కర్‌రావు తరపున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఇండిగో బంపర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్( మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ప్రయాణిం చేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

# అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్11:** తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఀఐంఓంఎ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.సామాన్యులకు సాధారణ, తత్కాల్ టికెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చేందుకు ఆధార్ బేస్డ్ ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం 322 రైళ్లకు దీన్ని వర్తింపజేశామన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టికెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని చెప్పారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ ట్రైన్ల టికెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# తొలి విడతలో 90 శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరపున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

# కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌలిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷-లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ-శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

# బెదిరింపులకు బెదరక... భార్య గెలుపే లక్ష్యం చేసిన కంచు లావణ్య భర్త!

- ఇది ఓటమి కాదు విజయానికి దారి కంచు లావణ్య - వార్డ్ మెంబర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 11:** స్థానిక ఎన్నికల వేళ.. ప్రచారం, రాజకీయ ఒత్తిడులు, బెదిరింపులతో కూడిన వాతావరణంలో కూడా కంచు లావణ్య భర్త ధైర్యంగా ముందుకు సాగారు. “మనమెవరికి కీడు చేయడం లేదు.. ప్రజల సేవ కోసం అడుగుపెడుతున్నాం. బెదిరింపులు మమ్మల్ని ఆపవు” 7వ వార్డు మెంబర్ కంచు లావణ్య భర్త కంచు సురేందర్ స్పష్టం చేస్తున్నారు.మహబూబాబాద్ నియోజకవర్గం కేసముద్రం మండలంలోని బుధవారం స్థానిక ఎలక్షన్ లో భాగంగా వెంకటగిరి గ్రామంలో ఏడవ వార్డు మెంబర్గా బిజెపి పార్టీ తరఫున కంచు లావణ్య పోటీ చేయడం గ్రామంలో కొందరు సీనియర్ నాయకులకు ఒకరకంగా వణుకు పుట్టించే విధానాన్ని కల్పించిందిప్రచారం, నామినేషన్ వేసిన రోజు నుండి మొదలుకుంటే ఎలక్షన్స్ అయ్యే బుధవారం వరకు సంప్రదింపులు,బెదిరింపులు, పలు రకాల వత్తిడీలు తీసుకువచ్చిన తన భర్త ప్రోత్సాహంతో లావణ్య సాహసంతో ధైర్యంగా పులిలా ముందుకు అడుగు వేసి నేను మీ వెంట ఉంటాను ప్రజలకు, ఊరుకు సేవ చేయడమే నా ధ్యేయం అంటూ స్థానిక సమస్యల పరిష్కారం, కాల్వలు–రహదారులు–తాగునీరు వంటి అంశాలపై నిజమైన మార్పు రావాలంటే లావణ్య విజయం అవసరమని ప్రజలకు వివరించుతూ ఇంటింటికీ కుటుంబం మొత్తం ఏకమై ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తుండడం చర్చనీయాంశమైంది. గ్రామంలో కొందరు నీకు ఒక ఓటు పడదు ఓడిపోతావ్ నువ్వు గెలవవు అని అంటున్న పగలు ప్రచారం అనంతరం ఓటర్లతోనే గడుపుతూ “భార్య గెలిస్తేనే వార్డ్ అభివృద్ధి” అనే నమ్మకంతో కంచు లావణ్య భర్త తన శక్తిమేరకు కృషి చేసినాడు. బుధవారం నిర్వహించిన స్థానిక ఎలక్షన్లలో వెంకటగిరి గ్రామానికి ఏడవ వార్డు మెంబర్గా ఒక్క ఓటు రాదు అన్న లావణ్య కు 27 ఓట్లు సాధించిన ఓటమిని సవిచూచింది. ఓటమిని కూడా గెలుపుగా భావించి లావణ్య మాట్లాడుతూ నా భర్త ప్రోత్సాహంతో ఊరుకు, వార్డుకు సేవ చేయాలనే సదుద్దేశంతో నిలబడిన నాకు ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని ధైర్యంగా నిలబడి నాకు ఒక ఓటు పడదు అన్నవారి కి దీటుగా వార్డ్ మెంబర్ గా నిలబడి ప్రజల సహాయ సహకారంతో 27 ఓట్లు సాధించిన నేను ఓడిన గెలుపు గానే భావిస్తున్నాను. ఈ ఓటమి ఇకముందు ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదురు నిలబడి ముందుకు సాగే ధైర్యం ఇచ్చిందని నవ్వుతూ తెలుపుతూ ఓటు వేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వీరే నెక్కొండ మండల కేంద్రంలో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు



**తొలిఅక్షరం/నెక్కొండ డిసెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు 29 గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను వెల్లడించిన ఎంపీడీవో యాసం లావణ్య. వివరాలు ఇలా ఉన్నాయి.అలంఖానిపేట బీసీ ఉమెన్, చీకటి రమాదేవి, నీలం రాధిక, నాంపల్లి నిరోషా, సూరూం సుజన, బొల్లి కొండ జనరల్ మహిళ, మాలోత్ అరుణ, భాను జ్యోతి, రెడ్యా నాయక్ తండా ఎస్టి ఉమెన్, ఆంగోత్ ఉమా, ఆంగోత్ దేవి, అమీన్పేట్ ఎస్సీ మెన్ అండ్ ఉమెన్, డెక్క ఎల్లయ్య, డెక్క చంద్రయ్య, పనికర బిసి మేన్ అండ్ వుమెన్, ఓరుగంటి సమ్మయ్య, కొల లక్ష్మణ్, రామన్నకుంట తండా ఎస్ టి ఉమెన్, గూగులోతు రేణుక, భానోత్ శారద, అప్పలరావుపేట జనరల్, ఉడుగుల అశోక్, దొడ్డ సతీష్, రాగం రాజేందర్, తోపనపల్లి జనరల్ ఉమెన్, కన్నబోయిన రజిత, చాగంటి మమత, వెంకటాపురం ఎస్ టి ఉమెన్, జాటోత్ కవిత, జాటోత్ శైలజ, బంజారా పల్లి ఎస్టీ జనరల్, భూక్య రమేష్, బాధావత్ రవి, లావుడియా వాగ్యనాయక్ తండ ఎస్ టి ఉమెన్, భూక్య బాజు, బోడ రాజేశ్వరి, చంద్రుగొండ జనరల్, అనుముల సుప్రజ, బక్కి కవిత, సంఘని సూరయ్య, గొల్లపల్లి బిసి మెన్ అండ్ వుమెన్, ధోనిక అశోక్, యం కుమారస్వామి, దాసరి సౌమ్య, మూడు తండా ఎస్టీ మెన్ అండ్ వుమెన్, బోడ బాలు, భూక్య రవీందర్, మూడు బాలాజీ, బోడ వీరన్న, దీక్షకుంట ఎస్సీ ఉమెన్, వారణాసి అనిత, కన్జర్ల కమల, జామండ్ల భూలక్ష్మి, మూడుసు రజిత, ముడుసు వినోద, సీతారాంపురం జనరల్, కట్టుకూరి విజయలక్ష్మి, కట్కూరి శేషారెడ్డి, ముదిగొండ జనరల్ మెన్ అండ్ వుమెన్, అనుముల శ్రీధర్ రెడ్డి, తుమ్మల సునీల్, పున్నం రంగారెడ్డి, హరిచంద్ తండా ఎస్టీ వుమెన్ జాటోత్ ఉపేంద్ర, జాటోత్ లలిత, జాటోత్ విజయ, గుండ్రపల్లి జనరల్ ఉమెన్, వల్లెం అరుంధతి, ఇటుకల దీపిక, బోళ్ళ యాదలక్ష్మి, కాస్నా తండా ఎస్సీ మెన్ అండ్ వుమెన్,సిహెచ్ ప్రభాకర్, పానుగంటి అశోక్,పి వెంకన్న, మడిపల్లి జనరల్ వుమెన్, ఆంగోత్ అనూష, తేజావత్ కవిత, నాగారం జనరల్ మహిళ , నాంపల్లి విజయ, పోలేపల్లి మంజుల, ఉండ్రాతి లావణ్య, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ జనరల్, తాళ్లూరి కృష్ణ ,కొమ్ము రమేష్ యాదవ్ ,తాళ్లూరు లక్ష్మయ్య ,పెండ్యాల హరిప్రసాద్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ తండా ఎస్టీ మెన్ అండ్ వుమెన్, భానొత్ రవికుమార్, బోడ అనిల్ కుమార్, పత్తిపాక ఎస్టి మెన్ అండ్ వుమెన్, లావుడియా యాకూబ్, లావుడియా సూరయ్య, పెద్ద కొరుపోలు ఎస్సీ మహిళ, చెరుకు మమత, జామాండ్ల పద్మ, మట్ట కీర్తన, మట్ట రేణుక, రెడ్లవాడ జనరల్ మెన్ అండ్ వుమెన్, బండి అఖిల్ ,దగ్గు సంతోష్ కుమార్, దూదిమెట్ల లావణ్య, అజ్మీర మంగ్య తండ ఎస్టీ మెన్ అండ్ ఉమెన్, బానోత్ వెంకన్న, మాలోత్ నరేష్, మాలోత్ వెంకన్న, మాలొత్ శివ లాల్, గొట్లకొండ జనరల్ మెన్ అండ్ వుమెన్, కునుసోత్ వెంకన్న, జాటోత్ బిక్షపతి, భూక్యా జనార్ధన్, సాయి రెడ్డి పల్లి జనరల్ ఉమెన్, మైనేని రత్తమ్మ, బండారుపల్లి వినాయ కుమారి, మహబూబ్ నాయక్ తండ ఎస్ టి ఉమెన్, బానోత్ మంజుల, భానోత్ సుశీల, పిట్ట కాలుబోడు తండా ఎస్టీ మెన్ అండ్ వుమెన్, ధరావత్ సతీష్, బాదావత్ సూర్య, సూరిపల్లి బిసి మహిళ, గడ్డం రజిత, జి కోమల, పి ప్రతిభ, ఎం శారద, ఎస్ ఎల్లమ్మ, చెరువు ముందరి తండా ఎస్టీ మహిళ, కులుసోతి మంగమ్మా, భానోత్ నీలా, కాగా చిన్న కొరుపోలు, వెంకట్ నాయక్ తండ, నక్కలగుట్ట తండా, దేవుని తండా, టేకులకుంట తండా ఈ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనాయి.

# చిన్న కోర్వోల్ కారోబార్ పిట్టల రాజు ముదిరాజ్‌కు పితృవియోగం

- నివాళులు అర్పించిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్




**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 11:** వరంగల్ జిల్లా,నెక్కొండ మండలం,చిన్న కోర్వోల్ గ్రామానికి చెందిన కారొబార్ పిట్టల రాజు ముదిరాజ్ తండ్రి పిట్టల బిక్షం ముదిరాజ్ అనారోగ్య రీత్యా అకాల మరణం చెందడం జరిగింది. విషయాన్ని మెపా నెక్కొండ మండల బాధ్యులు అన్నెబోయిన శ్రీను ముదిరాజ్ సమాచారం మేరకు “మెపా” ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) లివ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి జోహార్ పిట్టల బిక్షం ముదిరాజ్!అమర్ రహే పిట్టల బిక్షం ముదిరాజ్!! అంటూ నివాళులు అర్పించి కుమారుడు పిట్టల రాజుముదిరాజ్ కుటుంబ సభ్యులను పరమార్శించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ. పిట్టల రాజు ముదిరాజ్ జాతి పట్ల అభిమానం ఉన్న వ్యక్తి అని ఇలాంటి రాజు, పిట్టల ఐలయ్య తండ్రి బిక్షం ముదిరాజ్ చనిపోవడం బాధాకరం అని,వీరి కుటుంబానికి “మెపా” ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుబి దొంతర బోయిన నాగేష్ ముదిరాజ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శిబి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, నర్సంపేట బాధ్యులు: నూనె రంజిత్ ముదిరాజ్, పెండ్యాల స్వామి ముదిరాజ్,నెక్కొండ మెపా బాధ్యులుబి అన్నెబోయిన శ్రీను ముదిరాజ్,ఇనుగుర్తి మెపా బాధ్యులు: మాలి అశోక్ ముదిరాజ్ చిన్న కోర్వోల్ కుల పెద్దమనిషిబిపిట్టల సాంబయ్య,చిరబోయిన యాకాభ్రం,చిరబోయిన నాగార్జున్,చిరబోయిన యాదగిరి,ఇండ్ల శ్రీనివాస్, ఇండ్ల యాకన్న,ఇండ్ల సతీష్, ఇండ్ల పాపయ్య,మారబోయిన రాజు, ఎదురబోయిన కొమ్మాలు, అన్నెబోయిన శ్రీను,అన్నె బోయిన యిన పెద్దరాజు,అన్నెబోయిన రాజశేఖర్,అన్నెబోయిన ప్రశాంత్ ముదిరాజ్ లతో పాటు కుల పెద్దలు, బంధువులు,మెపా నెక్కొండ బాధ్యులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ప్రచారం మేజర్ గ్రామపంచాయతీ నెక్కొండలో కాంగ్రెస్దే హవా...

- సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి








**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 11:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిసి జనరల్ పెండ్యాల హరిప్రసాద్ మేరు. నర్సంపేట అభివృద్ధి ప్రదాత శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి అండతో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో చల్లా శ్రీపాల్ రెడ్డి, రావులహరీష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు భక్కీ అశోక్ ఆధ్వర్యంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ప్రచారంలో ఊపందుకుంది ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద బలంతో నెక్కొండ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయం అంటూ ప్రజల ఆశీర్వాదాన్ని తీసుకుంటున్న పెండ్యాల హరిప్రసాద్ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ, ప్రజలందరూ విశ్వాసంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తుంది అని నమ్మకంతో ప్రజలు వెన్నంటే ఉంటూ హరిప్రసాద్ ను గెలిపించే పంతం లో ముందుకు వెళుతున్నందున కాంగ్రెస్ పార్టీ జయ కేతన ఎగరేసే దిశలో ముందుకు కొనసాగుతోంది. జోరు పెంచుతున్న ప్రచారం.

# మీ లా దిగజారుడు రాజకీయాల సంస్కృతి మాది కాదు

- కుర్వగూడలో వేడెక్కుతున్న ఎన్నికల హెూరా..
- వారసత్వ రాజకీయాలపై బంగరం పల్లి వనితక్క ఫైర్



**తొలి అక్షరం/షాబాద్, డిసెంబర్ 11:** స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా కుర్వగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బంగరం పల్లి వనితక్క బరిలోకి దిగారు. తమ అభ్యర్థిత్వాన్ని అడ్డుకోవాలనే నెపంతో ప్రత్యర్థులు వినూత్న నిందలు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వనితక్క మాట్లాడుతూ... మేమేంటో ప్రజలకు తెలుసు, తప్పుడు ఆరోపణలు చేసి మా విలువను దిగజార్చే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు.నిస్వార్థంతో, సేవాభావంతో ఎన్నో రోజులుగా ప్రజల మద్దతు అందుకున్నామన్న విషయాన్ని జీర్ణించుకోలేని వారు చిల్లర ఆరోపణల దారిని ఎంచుకున్నారు. మీలా దిగజారుడు రాజకీయాల సంస్కృతి మాకు లేదు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడానికే బరిలోకి దిగాను. ప్రజా సంక్షేమమే మా ఏజెండా. ఓటర్లే మా బలం. తప్పుడు కథనాలతో ఎవ్వరినీ మభ్యపెట్టలేరని హెచ్చరించారు.ఓడిపోతామనే భయంతో మతిభ్రమించి ప్రవర్తిస్తున్న వారు.ప్రజలు ఇప్పుడు చైతన్యవంతులు అయ్యారు.వదంతులు నమ్మే రోజులు పోయావని గుర్తుంచుకోవాలి.మంచి చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చాను. ఎవరూ ప్రలోభాలకు గురికావద్దు%ౌ% భయపడవద్దు. నేనే మీతో ఉంటానని ప్రజలకు భరోసా కల్పించారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదమే తనకు శక్తి అని వనితక్క చెప్పారు.తప్పుడు ప్రచారాలు చేస్తే ఓటర్లే తుది తీర్పు చెప్తారు.ప్రజాభిమానమే నన్ను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కొలువుదీరిన చిన్న కొర్వోల్ గ్రామ పంచాయతీ పాలకవర్గం

- సర్పంచ్ బానోత్ అనిత -బద్రు నాయక్






**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్వోల్ గ్రామం లో ఎన్నికల అధికారులు గ్రామ పంచాయతీ ఆఫీసులో సమావేశపరిచి, నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బానోత్ అనిత కి ఎన్నిక ధ్రువపత్రం అందజేయడం జరిగింది. ఎన్నిక కాబడినవార్డు నెంబర్లను మరియు ఉపసర్పంచ్ ను వారికి సంబంధించిన ఎన్నిక ధ్రువపత్రాలను అందించడం జరిగింది. మరియు గ్రామ ఉపసర్పంచ్ ని కూడా ఎన్నుకోవడం జరిగింది. చిన్న కోర్వుల్ గ్రామ ఉపసర్పంచ్ గా తొగరు వెంకన్న ని పులి రాజు , బానోతు మోహన్ లు ప్రతిపాదించి బలపరచగా ఏకగ్రీవంగా తోగరు వెంకన్నను ఉపసర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన వార్డు మరియు ఉప సర్పంచ్ లకు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.


# చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

- గులాబీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కార్యవర్గ సభ్యులు



**తొలిఅక్షరం/నర్సంపేట డిసెంబర్ 11:** నియోజక వర్గం చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో కి ఆహ్వానించడం జరిగింది.లక్క విజేందర్(కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్), లక్క.కుమారస్వామి (కాంగ్రెస్ పార్టీ కార్యవర్గసభ్యులు), జైపాల్, రెడ్డి(కాంగ్రెస్,పార్టీసీనియర్,నాయకులు), జెట్టబోయిన. వీరభద్రయ్య(కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు),బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, స్థానిక సంస్థ ఎన్నికల ఇంచార్జి జున్నుతుల మహేందర్ రెడ్డి.మాజీ ఎంపీపీ జక్క అశోక్,బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంది శ్వేత–కృష్ణ చైతన్యరెడ్డి లు వారిని పార్టీ లో ఆహ్వానించడం జరింగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి రఫీ,మాజీ సర్పంచులు కుండే మల్లయ్య,హంస విజయరామరాజు, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా జక్క ఎన్నిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 11:** సంద్రలగూడెం స్వతంత్ర అభ్యర్థి జక్క లక్ష్మయ్య విజయం సాధించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సెంద్రలగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి జక్క లక్ష్మయ్య విజయం సాధించారు. జక్క లక్ష్మయ్య పూర్వ కంబాలపల్లి గ్రామ సర్పంచిగా పనిచేసిన అనుభవం ఉంది. గ్రామపంచాయతీలు విభజన తర్వాత ఉమ్మడి కంబాలపల్లి గ్రామం నుండి సెంద్రల గూడెం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడగా తొలి సర్పంచ్ గా జక్క లక్ష్మయ్య సతీమణి జక్క లక్ష్మి ఎన్నికై కబడింది. రెండో పరిచయం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జక్క లక్ష్మయ్య స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. పూర్వ ఉమ్మడి కంబాలపల్లి గ్రామ పరిధిలో తాను సర్పంచిగా పనిచేసిన కాలంలో ప్రజలతో మమేకమవుతూ వారి కష్టసుఖాలలో భాగస్వాములుగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎంతో చురుకుగా వ్యవహరించిన తిరుపట్ల ప్రజల్లో మంచి పేరు గడించారు. తాను ప్రజా ప్రతినిధిగా చేసిన మంచిపనులే తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా తిరిగి ప్రజలు సర్పంచ్ ఎన్నుకున్నారు.

# మీ ఆశీర్వాదంతోని ఘనవిజయం

**సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**మోత్కూల గూడ 2వ వార్డు సభ్యుడు జెట్ట నాగేష్**



**తొలి అక్షరం/మోత్కూల గూడ :** మోత్కూల గూడ గ్రామ నుండి 2వ వార్డు విజయం సాధించిన సభ్యుడు జెట్ట నాగేష్ కి హృదయపూర్వక అభినందనలు.కాలనీ సోదరీ సోదరీమణులకు అన్నలకు తమ్ముళ్లకు నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు మీ నమ్మకాన్ని వమ్ము చేయను. పారదర్శక పాలన అందించేందుకు మీ ముందుకు వచ్చాను. సమస్యలను కృషి చేస్తానని స్పష్టం చేశారు.మీ నాయకత్వం వార్డు అభివృద్ధికి మరింత బలాన్నిస్తుందని ఆశిస్తున్నాం.

# మంచితనమే నాయకునిగా నిలబెట్టింది



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్11:** మంచితనమే నాయకునిగా నిలబెట్టింది అనడానికి సాదృశ్యం ఉత్తర తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నిక కావడం. ఉత్తర తండ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో ఈ గ్రామపంచాయతీ పరిధిలోనే ఎంపీటీసీగా ప్రజా ప్రతినిధిగా పనిచేసిన కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సఫలమడివే కాకుండా, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారితో మమేకమవుతూ తాను చేసిన పనే, తిరిగి స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఉత్తర తండ గ్రామపంచాయతీ పరిధిలోని గుర్రాల గుట్ట, నేతాజీ తండా, రాయి గూడెం తండా, ఉత్తర తండ ప్రజలు ఆదరించి మంచి మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నుకున్నారు. తమ సమీప ప్రత్యర్థి కిషన్ నాయక్ పై సుమారు 180 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నారు.

## ఉద్యమ నేత డాక్టర్ అశోక్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 11:** తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ ఎన్ అశోక్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాత్రి 9 గంటలకు స్వయాన డాక్టర్ అశోక్ ఇంటికి వచ్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు భుజం తట్టి ధైర్యం చెప్పి ఓదార్చారు కుటుంబ విషయాలు అడిగి తెలుసుకుని ఎల్లప్పుడు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కూరెళ్ళ నరసింహ చారి,తాళ్లపల్లి సత్తిరెడ్డి,పున్న నరసింహ, మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి,తాటిపాముల శేఖర్ గౌడ్ ఎర్రోళ్ల సుక్కమ్మ, తాటిపాముల లింగస్వామి, తాటిపాముల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థి గెలుపు కోసం రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రచారం

**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 11:** ఈరోజు వలిగొండలోని భారీ ర్యాలీ తీసి, పలుసం రమేష్ అభ్యర్థిని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, బీసీలు ఐక్యమత్యంతో, ఓటు అనే ఆయుధాన్ని వజ్రంతో, వేసి గెలిపించాలని, వలిగొండ పట్టణ ప్రజలను అభ్యర్థించారు, బీసీలకి చీము రక్తం ఉంటే, బీసీలకే ఓటు వేయాలి అన్నారు, లేకుంటే తరతరాలు వాలే పాలిస్తారని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# వలిగొండలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు బలపర్చిన సర్పంచ్‌గా కుంభం వెంకట్ పాపి రెడ్డికి అవకాసం ఇవ్వండి


**• భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/వలిగొండ డిసెంబర్, 11:** 2019 కంటెస్టెడ్ సర్పంచ్ BRS పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ఆత్మ ఛైర్మెన్ గంగాదారి రాములు గారిని కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి..భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకట్ పాపి రెడ్డి కి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని జిల్లాలోనే వలిగొండ రూపురేఖలు మారుస్తాను, జిల్లాలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని తెలిపిన కుంభంనియోజకవర్గం లో భువనగిరి నుండి చిట్యాల వరకు 4లైన్స్ రోడ్డు వస్తుందని, గత ప్రభుత్వం లో నా సొంత మండలం పై సవితి ప్రేమ చూపించిన. BRS పార్టీ మాజీ ఎమ్మెల్యే బీబీనగర్, భువనగిరి , వలిగొండ మండలాలకు సంబంధించిన భూనదిగాని కాల్వ ను గత పది సంవత్సరాల కాలములో పట్టించుకొని BRS నాయకుడు..కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత భూనదిగాని కాల్వ కు 240కోట్లు తెప్పించిన ఘనత మాది..కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42% రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలను వెళతాను అని చెప్పిన మా ముఖ్యమంత్రి, అదే నినాదంతో బీసీ లకు భువనగిరి నియోజకవర్గంలో 52% బీసీ నాయకులే పోటీలో ఉన్నారు, ఇది మా కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి అని గ్రహించాలి ప్రతిపక్ష నాయకులు..మా వలిగొండ లో పరిస్థితి వస్తె గత 40 సంవత్సరాలుగా సర్పంచ్ చేసిన ఘనత కుంభం రమణ రెడ్డి, ఈ రోజు ఇన్ని రోజులకు ప్రత్యేక పరిస్తితులలో అవకాశం వస్తె కుంభం రమణారెడ్డి కొడుకు మా కుంభం వెంకట్ పాపి రెడ్డి సర్పంచ్ అభ్యర్థి మీ ముందుకు వస్తున్నాడు అశ్విరదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరిన కుంభం..ఎమ్మెల్యే సమక్షంలో BRS నాయకులు MAMILLA రత్నయ్య , పోలేపాక బిక్షపతి లతో పాటు 20మంది BRS పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించిన...

# రాజులకొత్తపల్లిలో అలజడి!

**• 350 మెజార్టీతో కొండ జనార్దన్ రెడ్డి ఘన గెలుపు - కాంగ్రెస్‌కు ఊహించని ఎదురుదెబ్బ! • తమ కుటుంబానికే చెందిన అభ్యర్థిని ఓడించిన సంచలన తీర్పు.. గ్రామం ఏకగ్రీవంగా జనార్దన్ వైపు!**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 11:** నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామం, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఏవరీతిగా తీర్పు ఇస్తుందో అన్న ప్రశ్న రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపింది. కుటుంబ రాజకీయాలు, గుత్తుబలాలు, పార్టీల ప్రభావం ు అన్నింటినీ దిగజార్చుతూ ప్రజలు ఒకవైపుగా నిలిచారు. ఫలితంగా, కొండ జనార్దన్ రెడ్డి 350 భారీ మెజార్టీతో ఘన విజయం నమోదు చేశారు.ఈ ఎన్నికలో ప్రత్యేకత ఏమిటంటే ఆయన ఎదురుగా నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కాదుతమ ఇంటికే చెందిన బంధువు, పేదనాన్న కొడుకు కొండ దామోదర్ రెడ్డి!ఇద్దరు ఒకే వంశం, ఒకే ఊరు, ఒకే కుటుంబపు పేరు కానీ ప్రజలు ఒకే మాట చెప్పారు:“జనార్దన్!”ఫలితాలు వెలువడేలోపే గ్రామంలో ఉత్కంఠ తారాస్థాయి చేరింది. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచే ఆధిక్యం సాధించిన జనార్దన్ రెడ్డి, చివరికి 350 ఓట్ల భారీ మెజార్టీతో ప్రత్యర్థిపై చెయ్యి పైచేయి సాధించారు.ఫలితాలు ప్రకటించగానే గ్రామం మొత్తం ఒకేసారి గర్జించింది.గల్లీలు నినాదాలతో మార్మోగిపోయాయి డప్పుల గళం దట్టంగా వినిపించింది మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు యువత పూల చల్లార్చి అద్భుత సంబరాలు చేశారు.విజయం అనంతరం మాట్లాడిన జనార్దన్ రెడ్డి భావోద్వేగంతో చెప్పారు:“ఈ విజయం నా దే కాదు రాజులకొత్తపల్లి ప్రజల ఏకస్వరం. ఎవరి మీద కోపం కాదు, ఎవరి మీద ప్రేమ కాదు ు ప్రజల నిర్ణయం. నాకు ఇచ్చిన గౌరవానికి తల వంచి నమస్కరిస్తున్నా.”స్థానికులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు:“అవసరం వచ్చినపుడు ఎవరికి వెళ్లాలో, ఎవడిని నమ్మాలో గ్రామానికి తెలుసు. ఈసారి ప్రజల తీర్పు సూటిగా పడింది ు జనార్దన్ వైపు!”ఈ ఎన్నికతో రాజులకొత్తపల్లి మరోసారి నిరూపించింది పార్టీలు కాదు, ప్రజల మనసు ఎవరితో ఉందో అదే అసలు శక్తి!350 మెజార్టీ ు అది కేవలం సంఖ్య కాదు%ౌ%ప్రజల ఏకతా గర్జన!

# మీ దీవెనలే.... ఈ విజయం దక్కింది.

**• ఎనిమిది వార్డులకు గాను... ఏడు వార్డులు ఘనవిజయం**

**• మోత్కూల గూడ గ్రామ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి జెట్ట లావణ్య రమేష్ సర్పంచ్‌గా ఘన విజయం**



**తొలి అక్షరం/నందిగామ:** నందిగామ మండల పరిధిలోని మోత్కూల గూడ గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి జెట్ట లావణ్య రమేష్ సమీప అభ్యర్థి పై 68 ఓట్లతో గెలుపొందారు.మీ దీవెనలతోనే ఈ విజయం సాధించాలని , సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నా ముందున్న ఏకైక లక్ష్యం.మోత్కూల గూడ గ్రామం అభివృద్ధి . కచ్చితంగా మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాను. గ్రామ రూపురేఖలను మార్చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..: సర్పంచ్ అభ్యర్థి మల్లేష్



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 11:** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరము కృషి చేస్తానని సిపిఎం పార్టీ వలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి మిరియాల మల్లేష్ మిర్యాల మల్లేష్ ఓటర్లకు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 6,7,8,9 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో మల్లేష్ ను అధిక గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ టిఆర్ఎస్ అభ్యర్థి మిర్యాల మల్లేష్ మాట్లాడుతూ నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వం పథకాలు మంజూరుకు సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువ లు వీధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు రామన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల నుండి వంద పడకల వరకు పెంచడానికి తన వంతు సోయశక్తుల కృషి చేస్తానని మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆరువారు ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు బందెల రాములు, రామిని లక్ష్మణ్, మాజీ కో - ఆప్షన్ సభ్యులు అమీర్ ఖాన్, గౌరిగే నరసింహ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, ఎండి.ఏజాస్ 8 వార్డ్ అభ్యర్థి లవణం రాము, ఒకటవ వార్డు అభ్యర్థి జడ సంతోష్, అండాలు, రాధిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహులపేట వస్త్రం తండాల్లో స్వతంత్ర అభ్యర్థి అఖిల ప్రభంజనం

**తండాల నడుమ మార్పు.. సంకేతాలు.. ఉంగరం గుర్తు వైపు ప్రజా తరంగం!**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్11:** నర్సింహులపేట మండలంలోని వస్త్రం తండా, గ్యాంగ్ తండా, కొత్త తండా, బక్కచంద్రు తండా, అమర్‌సింగ్ తండాల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అఖిల ప్రచారం ఊపందుకుంది. ఉదయం నుంచే ప్రారంభమైన పర్యటన%ౌ% రాత్రివరకూ ఆగని ప్రజా సందడి. ప్రతి తండాకి చేరుకునే సరికి మహిళలు, యువత, పెద్దలు భారీగా ముందుకు రావడం ఎన్నికల రంగాన్ని వేడి చేస్తోంది.ప్రతీ ఇంటి ముందూ ఆగి ప్రజలతో మాట కలిపిన అఖిల మాటల్లో స్పష్టమైన ధైర్యం, సేవాభావం కనిపించింది “పదవి కోసం కాదు%ౌ% సేవ కోసం వచ్చాను. ఆశయం ఒక్కటేమన తండా, మన గ్రామం అభివృద్ధి చెందాలి. ఉంగరం గుర్తుకు ఓటేస్తే%ౌ% మార్పు ఎలా ఉంటుందో నేను చేసి చూపిస్తా” అని అఖిల ప్రకటించటం గ్రామాల్లో విశేష చర్చకు దారితీసింది.తండాల వెనుకబాటుతనం, తాగునీటి సమస్యలు, విద్యుఇలాంటి ప్రాథమిక అంశాలను గుర్తు చేసిన అఖిలు“నేను చదువుకున్న అమ్మాయి. పరిపాలనలో పారదర్శకత, గ్రామాభివృద్ధి అంటే ఏమిటో నాకు తెలుసు. ఇప్పటివరకు మీకు అబద్ధాలు చెప్పిన వారిని నమ్మకండి%ౌ% చదువులేని చేతుల్లో భవిష్యత్తు పెట్టకండి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామ అభివృద్ధిపై తన వ్యక్తిగత నిబద్ధతను నిరూపించేలా అఖిల చేసిన హామీ ఇంకా పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది “ఇప్పుడు నా దగ్గర ఎంత ఆస్తి ఉందో%ౌ% ఐదు సంవత్సరాల తర్వాత సర్పంచ్ అయినా అదే ఆస్తి ఉంటుందని బాండుపేపర్ మీద రాసి ఇస్తా. సంపాదించడానికి కాదు%ౌ% మీ జీవితాల్లో వెలుగు తీసుకురావడానికి వస్తున్నా” అని ఆమె స్పష్టం చేశారు.పజల్లో నమ్మకాన్ని పెంచుతూ అఖిల మరో కీలక పిలుపునిచ్చారు“గ్రామం ఎలా ఉండాలో%ౌ% రోడ్లు, నీరు, డ్రైనేజీ, విద్యుప్రతి ఇంటికీ అభివృద్ధి చేర్చడమే నా లక్ష్యం. ఒక్కసారి నన్ను నమ్మి ఉంగరం గుర్తుకు ఓటేయండి. ఐదు సంవత్సరాల్లో మన గ్రామం మారిన తీరు చూసి మీరు గర్వపడేలా చేస్తా” అని ఆమె అన్నారు.అఖిల పర్యటన సాగిన ప్రతీ తండాలో ప్రజలు సర్వస్వంగా ఆహ్వానించడం, పెద్ద ఎత్తున గుమిగూడడం చూస్తుంటేఈసారి తండాలు మార్పుకు సిద్ధమయ్యాయన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి.్వతంత్ర అభ్యర్థిగా ప్రారంభమైన అఖిల ప్రచారం%ౌ% ఇప్పుడు నర్సింహులపేట తండాల మధ్య ప్రజా ప్రవాహంగా మారింది.ఉంగరం గుర్తు వైపు ప్రజా సమీకరణం వేగం పెంచుతోంది.

# అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట గరిక సత్యనారాయణ





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 11:** రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో విస్తృత ప్రచారం మరియు రామన్నపేట పురవీధుల్లో రోడ్ షో నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిగరికె సత్యనారాయణ లి. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజక వర్గం దుగ్గొండి మండల కేంద్రంలో నాచినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుజాత రాజుతో తొలి అక్షరం ముఖాముఖి

**తొలి అక్షరం రిపోర్టర్: సుజాత గారు నమస్తే గతంలో మీరు ఎంపీటీసీగా సేవలను అందించి అందరి ప్రశంసలను అందుకున్నారు ఇప్పుడు సర్పంచిఅభ్యర్థిగా బరిలోకి దిగారు దీనిపై మీయొక్క స్పందన.** సుజాత రాజు ముందుగా మీడియా మిత్రులకు నమస్కారాలు తెలియజేస్తూ..గతంలో ఎంపీటీసీ స్థానంలో నిలిచి చేసినటువంటి ఆ సేవను గుర్తించిన మా ఊరి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మా ప్రియతమా నాయకుడు దొంతి మాధవరెడ్డి, నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులకు,కార్యకర్తలు, ప్రజలు,అందరూ కలిసి ముక్త కంఠం తో సర్పంచిగా పోటీ చేయాలని నిర్ణయించడంతో బరిలోకి దిగాము. **తొలి అక్షరం రిపోర్టర్ కేవలం మిమ్మల్ని మాత్రమే సర్పంచ్ అభ్యర్థిగా ఎంచుకోవడానికి గల కారణం ఏమైనా ఉందా?** సుజాత రాజు తప్పకుండా మొదటి నుంచి మాది ప్రజాసేవకు సంబంధించినటు వంటి కుటుంబం నేపద్యం కలిగినది మా ఆయన వాళ్ళ బంధువులు అంతా కూడా పలు పార్టీలలో ప్రజలకు ఏదో రకంగా సేవలు చేసినటువంటి వారే, ఆ కారణం చేతనే నేడు నాకు ఈ అవకాశం దక్కిందని భావిస్తున్నాను. **తొలి అక్షరం రిపోర్టర్ గ్రామస్థాయిలో సర్పంచ్ అభ్యర్థిగా మీరు గ్రామ ప్రజలకి ఏమని సందేశం ఇవ్వాలను కుంటున్నారు.?** సుజాత రాజు గ్రామ ప్రజలకు నిజంగా నేను ఈ పత్రిక ముఖంగా తెలియజేయు విషయం ఏమిటంటే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యల పైన పూర్తి అవగాహనతో నేను ఉన్నాను ఆ అవగాహన తోనే నేను ఈ బరిలోకి దిగాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను అది అధిక మెజారిటీతో గెలిపిస్తే వాటన్నింటిని నేను పరిష్కరిస్తాను అంతేకాకుండా అభివృద్ధికి నా కుటుంబం కూడా స్వంత ఖర్చులతో సేవలు చేసుకునే అవకాశాన్ని కూడా చూసుకుంటున్నాను కాబట్టి గ్రామంలోని యువకులు,మహిళలు, పురుషులు,ప్రతి ఒక్కరు తమ వంతుగా తమ ఓటు హక్కును నిజమైనటు వంటి నిబద్ధత కలిగినటువంటి ఒక చక్కటి ఆలోచన విధానాన్ని కలిగి ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి గనక పట్టం కట్టినట్లయితే నాచినపల్లి గ్రామ అభివృద్ధి అనేది ఒక బాధ్యతయు తంగా చేసి చూపిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ముఖ్యంగా ఎలక్షన్ బరిలో ఉంగరపు గుర్తును నాకు కేటాయించడం జరిగింది. ఆ గుర్తు కి ఓటును వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధిని చేసి చూపిస్తా అని తెలియజేస్తున్నాను.



## దుగ్గొండి మండల కేంద్రమైన లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కన్నం అలీమా చిరంజీవిల మనోగతం

**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 11 :** నియోజకవర్గంలోని దుగ్గొండి మండల కేంద్రంలో లక్ష్మీపురం గ్రామా కాంగ్రెస్ అధికార పార్టీ అభ్యర్థి కన్నం అలీమా చిరంజీవి లు టీ వీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సందర్భంగా వారు మాట్లాడుతూ... లక్ష్మీపురం గ్రామంలో ఉన్నటువంటి అనేక సమస్యల పైన గ్రామ అభివృద్ధి పైన పలు అంశాలను వివరించడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాట్లాడుతూ..గత బి ఆర్ యస్ ప్రభుత్వము పది సంవత్సరాల పాలన లో జరిగిన అన్యాయం వలన తమ గ్రామం నియోజకవర్గంలో వెనుక పడిందని కనీస సౌకర్యాలకు అవకాశం లేకుండా పోయిందని, కనీసం చనిపోయిన వ్యక్తిని కాటివరకు మోసుకెళ్ళే దారులు కూడా సరిగా లేవని,పొలాలకు వెళ్లేటువంటి రైతులకు బాటలు లేవని,దళిత బంధు,డబల్ బెడ్ రూమ్ లో ఇల్లు ఆశ చూపి ఒక్క అభివృద్ధి పనిని కూడా గత పది సంవత్సరాలలో చేయలేదని విమర్శించారు.ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఎనుముల రేవంత్ రెడ్డి, నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ప్రియతమ నాయకుడు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యం లో లక్ష్మీపురం గ్రామానికి అభివృద్ధి జరుగుతుందని నమ్మకం ఉందని, అందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ఊరు డెవలప్మెంట్ కి కావలసినటు వంటి అన్ని అవకాశాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారాలతో పూర్తిగా అభివృద్ధి చేసుకోవడానికి ఇదొక అవకాశం అని తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఉప సర్పంచ్ రాజాబాబు మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్నటువంటి గ్రామంలో అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని దాని కారణంగా ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ఉన్న ఇండ్లను కూలదోసి ప్రజలను రోడ్డు మీద పడేసారని,ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ వల్ల పేద ప్రజలు ఇంటిని నిర్మించుకొనటంలో సంతోషంగా ఉన్నారని త్వరలో వాటి గృహప్రవేశాలు వైభవపేతం గా జరుగుతాయని.నియోజకవర్గానికి ఈ మధ్యనే విచ్చేసి సభలో మరో 3 వేల ఇండ్లు అదనంగా సాంక్షన్ చేపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని ఆ మాట ప్రకారం మా గ్రామ లోని ప్రజలందరికీ ఆ పథకం వర్తింపజేసే విధంగా మేము చొరవ చూపుతామని,ప్రజా ప్రభుత్వంలోని పల్లెల అభివృద్ధి అనేది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకు



పూర్తి బాధ్యత యుతమైన టువంటి పరిపాలన సాగిస్తున్నటువంటి దొంతి మాధవరెడ్డి సహకారంలో.అభివృద్ధి జరుగుతుందని నమ్మకం మాకు ఉందని ఆ నమ్మకము కారణంగానే సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అలిమ చిరంజీవిలను మీ ఓటుతో ప్రాధాన్యతను ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించి ఊరి అభివృద్ధిని చేసుకుంతమని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేనాలాలో నాయకత్వం నూతన అధ్యాయం

**● బిఆర్ఎస్ నుంచి పెరుమాళ్ళ ఉపేంద్ర గౌడ్ ఉపసర్పంచిగా బాధ్యతలు స్వీకరణ ● ప్రజల విశ్వాసమే నా బలముఉపేంద్ర గౌడ్ ● సమస్యలు కాదు... పరిష్కారాలే నా లక్ష్యం ● అభివృద్ధికి ఉపేంద్రతోనే కొత్త వెన్నెల**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 11:** నెల్లికుదురు మండలంలోని నేనాలా గ్రామంలో రాజకీయ వాతావరణం కొత్త జోష్‌తో మార్మోగింది. గ్రామ ప్రజల ఆశీర్వాదం, బిఆర్ఎస్ పార్టీ నమ్మకంతో పెరుమాళ్ళ ఉపేంద్ర గౌడ్ అధికారికంగా ఉపసర్పంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా కనిపించింది.బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉపేంద్ర గౌడ్ భావోద్వేగంతో మాట్లాడారు"నా మీద నమ్మకంతో ఈ గౌరవం ఇచ్చిన నా నేనాలా ప్రజలకు నమస్కారం. నేను మీ ఇంటి మనిషిని మీ సమస్య నా సమస్య. నేనాలాలో ఎవరైనా కష్టంలో ఉంటే 'ఉపేంద్ర ఉన్నాడు' అని చెప్పేలా నేను పని చేస్తా. మాట కాదునా పని మీ ముందు మాట్లాడుతుంది," అని శపథం చేశారు.గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకి వెళ్లి ప్రజల అవసరాలను సేకరించే ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తాగునీరు, కాలువలు, వీధి దీపాలు, రోడ్లుఇవి మాత్రమే కాదు, యువత కోసం ఉపాధి–శిక్షణ కార్యక్రమాలు, మహిళల కోసం సపోర్ట్ గ్రూపులు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ "ఉపేంద్ర గౌడ్ వచ్చాక నేనాలాకు నిజమైన సేవ చేసే నాయకుడు దొరికాడు. మాట నిలబెట్టుకునే వ్యక్తి. గ్రామం కోసం రాత్రింబగళ్లు పడే మనిషి" అని కొనియాడారు.

# పట్టణానికి దీటుగా ఉప్పరిగడ్డను మారుస్తా...

**● ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా...**

**● సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన చందు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 11:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉప్పరిగడ్డ గ్రామ పంచాయతీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.అభివృద్ధి పట్ల దృఢసంకల్పం, గ్రామం కోసం నిరంతరంగా చేసిన సేవలను గుర్తించిన ఓటర్లు, ఉప్పరి గడ్డ సర్పంచ్ పదవికి చందు నాయక్‌ను ఘన విజయంతో గెలిపించారు.ఫరూక్ నగర్ మండల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో చందు నాయక్ భారీ మెజారిటీతో గెలుపొందడం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పింది. ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ..ఉప్పరిగడ్డను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలను వెల్లడించారు.పట్టణానికి దీటుగా ఉప్పరిగడ్డను మారుస్తామని చందు నాయక్ అన్నారు.గ్రామంలోని రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారాన్ని ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటానని చెప్పారు.ప్రతి కుటుంబం పురోగతిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అందించే పథకాలను పారదర్శకంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు.ఉప్పరిగడ్డను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతనని స్పష్టం చేస్తూ, యువతకు అవకాశాలు, మహిళలకు గౌరవం, వృద్ధులకు భరోసా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.చందు నాయక్ విజయం గ్రామ ప్రజల ఆశలు, విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఆయన నాయకత్వంలో ఉప్పరిగడ్డ నూతన అభివృద్ధి దిశగా పయనిస్తుందనే నమ్మకం గ్రామంలో వ్యక్తమవుతోంది.



## పులిగిల్ల స్వతంత్ర సర్పంచి అభ్యర్థిగా బండారు రాము స్వప్న





**తొలి అక్షరం :వలిగొండ, డిసెంబర్, 11:** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో, స్వతంత్ర అభ్యర్థి బండారి స్వప్న రాము, ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ, తన గెలుపుతో ఊరిని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అవినీతి రైత పాలన అందిస్తానని, గ్రామ పెద్దలను ప్రజలను, మనసారా మమ్మల్ని దీవించి గెలిపించాలని, నా ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని, పులిగిల్ల ప్రజలను అభ్యర్థించారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజి భార్గవి భాస్కర్‌ను గెలిపించండి

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 11:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజి భార్గవి భాస్కర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెల్లంకి గ్రామ ప్రజలకు తెలిపినారు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాజీ సర్పంచులు పున్న వెంకటేశం తాళ్లపల్లి. సత్తిరెడ్డి కూరెళ్ళ. నరసింహ చారి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జనరల్ స్థానాలలో బీసీలను గెలిపించండి

**● బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 11:** నియోజకవర్గంలోగ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా జనరల్ స్థానాలలో బీసీ సర్పంచులుగా పోటీ చేస్తున్న వారిని బీసీలంతా ఒక్కటై ఐకమత్యంతో బీసీ అభ్యర్థులకు ఓటేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యం చాటి చెప్పాలని కోరడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5,380 సర్పంచ్ స్థానాలు దక్కేవని అన్నారు. అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి తగ్గించి మోసం చేసిందని ఆరోపించారు. బీసీలకు రావాల్సిన 3,400 బీసీ రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు కావాలన్నా, బీసీ ల తలరాతలు మారాలన్నా బీసీల ఓటు బీసీలకే వేసుకొని "ఓటు మనదే... సీటు మనదే..." అనే నినాదంతో సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత బీసీ లపై ఉందని అన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా సెక్రటరీగా మాటూరి రమేష్(కురిమిల్ల)




**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 11:** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) ఆధ్వర్యంలో హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాస్ రావు, ఉమ్మడి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ లు మాటూరి రమేష్ (కురిమిల్ల) ను వరంగల్ జిల్లా సెక్రటరీ గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు.జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రు నాయక్, జిల్లా సెక్రటరీ పసుల అశోక్ కుమార్, వరంగల్ అర్బన్ సెక్రటరీ కొడకండ్ల శ్యామ్, నర్సంపేట టౌన్ యూత్ సెక్రటరీ గోపగాని నాగరాజ్, కడారి సురేష్, మారపాక రమేష్,గాండ్ల శ్రీనివాస్ లతో పాటు ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పాల్గొన్నారు.

## నేనాల తీర్పు సంధ్య రమేష్‌కు మెజార్టీ.. గ్రామం మొత్తం ఆశీర్వాదాలే!

### “అధికారం కోసం కాదు.. సేవ కోసం గెలుపు” సంధ్య రమేష్

### “ప్రజల ఆశీర్వాదమే నా శక్తి... జీవితం మొత్తం నేనాల సేవకే”



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 11:** నెల్లికుదుర్ మండలంలోని నేనాల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి యాసం సంధ్య రమేష్ విప్లవాత్మక మెజార్టీతో గెలుపొంది గ్రామ రాజకీయ చరిత్రలో నూతన అధ్యాయాన్ని రాశారు. పోలింగ్ ప్రారంభం నుండి ప్రజలు భారీగా ఓటు వేయడం, ముఖ్యంగా మహిళలు, యువత స్వచ్ఛందంగా క్యూలు కట్టడం సంధ్య రమేష్ పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది.గెలుపు అనంతరం భావోద్వేగంగా స్పందించిన సంధ్య రమేష్ “నేను గెలిచింది నా పేరుతో కాదు.. మన నేనాల ప్రజల ఆశీర్వాదంతో. నాకు అధికారం అవసరం లేదుబీ సేవ చేయడం కోసం ఇచ్చిన ఈ అవకాశాన్ని జీవితాంతం నిలబెట్టుకుంటాను. ఎవరికైనా ఎప్పుడు అవసరం వచ్చినా నేను ముందుంటాను” అని హామీ ఇచ్చారు.

## మీ ఆదరాభిమానాలు... నా బాధ్యతకు పునాది

**- మోత్కుల గూడ గ్రామ డిప్యూటీ సర్పంచ్ వారనసి నరసింహ**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 11:** మీరు చూపిన అపారమైన విశ్వాసం, ప్రేమ, ఆశీర్వాదాలతోనందిగామ మండ లం మోత్కులగూడ గ్రామ డిప్యూటీ సర్పంచ్ వనరసి నరసింహ పదవి దక్కినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ గౌరవం నా ఒక్కరిదే కాదు. మన గ్రామ ప్రజలంతా కలసి ఇచ్చిన విజయం. మీ అందరి ఆశలు, అభిలాషలు నన్ను మరింత బాధ్య తతో ముందుకు నడిపిస్తున్నాయి.గ్రామంలోని ప్రధాన సమస్యలు నీటి సమస్య, రహదారులు, పారిశుద్ధ్యం, లైటింగ్, పేదలకు ప్రభుత్వం అందించే పథకాల అమల ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి కట్టుబడి ఉన్నాను.నా పై మీరు ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయను.పక్షపాతం లేకుండా, రాజకీయ దూరదృష్టితో,ప్రతి గడపప్రతి కుటుంబం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తాను.ఈ విజయాన్ని సాధ్యం చేసిన అభిమానులకు, కార్యకర్తలకు,మహిళా సోదరీమణులకు, యువ తకు, వృద్ధులకు,ప్రతి ఒక్క ఓటరికి నా హృదయపూర్వక ధన్య వాదాలు.మీ సేవలో.. వారనసి నరసింహ మీ డిప్యూటీ సర్పంచ్

## తారా సింగ్ బావి - రాజులకొత్తపల్లి - సీతారాంపురం

# ప్రాంతాల్లో అడుగడుగునా పోలీసుల నిఘ

### రాత్రంతా గస్తీ - ప్రజల అద్భుత స్పందనతో ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 11:** నెల్లికుదురు మండలం:స్థానిక ఎన్నికల నేపథ్యంలో మూడు గ్రామాల్లోనూ పోలీసులు అప్రమత్తంగా పహారా నిర్వహించడం, గ్రామస్థుల విశేషమైన సహకారం ఎ ఈ రెండూ కలిసొచ్చి ఎన్నికలను ఏ చిన్న ఉద్రిక్తత లేకుండా విజయవంతంగా పూర్తి చేశాయి. తారా సింగ్ బావి, రాజులకొత్తపల్లి, సీతారాంపురం గ్రామాలన్నీ నిన్న రాత్రి పోలీసుల సురక్షిత కవచంలో నిద్రపోయాయి.స్పెషల్ ఎస్సై షేక్ బాషా స్వయంగా ముందుండి 20 మంది సిబ్బందితో రాత్రంతా క్షణక్షణం పరిస్థితిని పర్యవేక్షించారు. గ్రామ వీధులు, పోలింగ్ కేంద్రాల వద్ద, ముఖ్య కూడళ్లలో పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించడంతో ఎలాంటి అసాంఘిక చర్యలకు అవకాశం లేకుండా చేశారు.ఎస్సై షేక్ బాషా మాట్లాడుతూ “మా బృందం రాత్రంతా నిద్రపోకుండా పహారా చేసింది. కానీ అందుకు తోడుగా గ్రామ ప్రజలు చూపిన సహకారం నిజంగా అభినందనీయం. వారు మాతో కలిసి పనిచేయడంతో చిన్నపాటి గొడవకైనా అవకాశం రాలేదు. మొత్తం ఎలక్షన్ ప్రక్రియ అద్భుతంగా, పూర్తిగా శాంతియుతంగా సాగింది” అని తెలిపారు.డబ్బుల పంపిణీ, వ్యక్తిగత ఘర్షణలు, రాజకీయ వర్గాల మధ్య విభేదాలు ఏవీ చోటుచేసుకోకుండ శాంతి నెలకొనడం పోలీసుల అప్రమత్తతకు, ప్రజల సహకారానికి నిదర్శనంగా నిలిచింది.

# ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

### చేసిన అభివృద్ధి మమల్ని గెలిపిస్తుంది
### ఉంగరం గుర్తుపై ఓటు వేయండి
### ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు
### చంద్రుపట్ల బిఆర్ఎస్ అభ్యర్థి విజయలక్ష్మి





**తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్ 11:**మండల పరిధిలో ఉన్న చంద్రుపట్ల గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దటమే మా ముందున్న లక్ష్యం అని ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి అన్నారు. గురువారం కాటంనేని నివాస గృహంలో మాట్లాడుతూ గత 4 దశాబ్దాలుగా మేము గ్రామానికి చేసిన పనులే మమ్మల్ని గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రుపట్ల గ్రామంలో టిడిపి, సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నమని మా గుర్తు ఉంగరం గుర్తు అని ఉంగరం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి ప్రజలు మమ్మల్ని ఆదరించి గెలిపించాలని కోరారు. మా గ్రామంలో 2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునేందుకు వారు ఉండటానికి నివాస గృహాలు లేకుండా ఇబ్బంది పడుతున్న సమయంలో 15 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఎస్సి, ఎస్టి, బిసి ప్రజలకు కాలనీ ఏర్పాటు చేశామని తెలిపారు. ముగ్గ వెంకటాపురం లో ఉన్న మత్స్యశాఖ సొసైటీ అందులో నుండి విభజించి చంద్రుపట్ల గ్రామానికి 150 మంది సభ్యులతో సొసైటీ ఏర్పాటు చేశామని తెలిపారు. మా గ్రామంలో రజకులను ఆదుకునేందుకు రజక సంఘం సొసైటీ ఏర్పాటు చేసి ఒక చెరువుకు సర్వ హక్కులు కల్పించామని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి పింఛను 200 నుండి పెరిగిన 2 వేల వరకు అందరికీ మేము ఇప్పించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు 250 కాలనీలు ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నాయకత్వంలో కెసిఆర్ ప్రభుత్వం నందు ఇరవై డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించమని తెలిపారు. చెన్నూరు సొసైటీ చైర్మన్ గా ఉండగా సుమారు 200 మందికి రుణాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. పొలాలకు వెళ్ళటానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పుడు చంద్రుపట్ల నుండి ఎర్రబోయినపల్లి వెళ్లడానికి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నిధులతో రహదారి ఏర్పాటు చేశామని తరువాత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రైతుల భాగస్వామ్యం ప్రభుత్వ నిధులతో బీటి రోడ్ వేసామని తెలిపారు. చంద్రుపట్ల నుండి జిడిపిపల్లి కి బీటీ రోడ్డు నిర్మాణం చేయించడం జరిగిందని అన్నారు. గ్రామంలో రెండున్నర కోట్లతో సండ్ర సహకారంతో సీసీ రోడ్డులు ఏర్పాటు చేయడం, విద్య కమిటీ చైర్మన్ గా ఉండగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే డిఆర్డిఏ నుండి మాజీ ఎమ్మెల్యే సండ్ర సహకారంతో రెండు కోట్ల రూపాయలతో నూతన భవనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులను దృష్టిలో పెట్టుకొని సొసైటీ గోడౌన్ ఏర్పాటు చేశామని అన్నారు. కొత్త కాలనీలో వాటర్ పైప్లైన్, విద్యుత్ లైన్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేసేయమని అన్నారు. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ద్వారా 3 చేతిపంపులు ఏర్పాటు చేసామని, పలు చోట్ల గ్రామంలో బోర్లు వేయించామని తెలిపారు. మాలపల్లి ఎస్సీ కాలనీలో నీటి కొరత ఏర్పడడంతో ప్రత్యేకంగా పైపులైన్లు వేసి ఇబ్బందులు తొలగించామని తెలిపారు. మాలపల్లి స్మశాన వాటికలో ఫెన్సింగ్, బోరు, కాంపౌండ్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్ఎస్పి కాలువ నుండి రెండు తూములు ఏర్పాటు చేసి పంచరాయి భూములకు సుమారు 200 ఎకరాలకు నీళ్లు అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామ సర్పంచ్ గా ఉన్న మా తండ్రి కాటమనేని నాగయ్య పాత మాలపల్లికి స్థలం కొని కాలనీ ఏర్పాటు చేశారని అన్నారు. **ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తాం:** గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించిన వెంటనే మొట్టమొదటిగా చేసే పని రైతులకు ఉపయోగపడే విధంగా కొత్త కుంట ఆయకట్టు దారి ఏర్పాటుకు మరమ్మతులు చేయడం జరుగుతుందని అన్నారు. మాలపల్లి స్మశాన వాటికకు దారి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి గమనించి స్థలం కొని దారి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో కోతులు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయటం, మిగిలిపోయిన సిసి రోడ్లు ఏర్పాటు, విద్యుత్ లైన్లు ఏర్పాటు, త్రాగునీటి ఏర్పాటు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయటం, కల్లూరు నుండి చంద్రుపట్ల వరకు డబల్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని, అందరి సహకారంతో ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడంలో విశేషమైన కృషి చేస్తామని పలు హామీలతో కూడిన వరాలు కురిపించారు. పరిగడుపు కృష్ణయ్య, పరిగడుపు సూరయ్య, మేకల రాజేష్, పెరుమల్ల ఆశీర్వాదం, మేకల కరుణాకర్, పరిగడుపు శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి








### మాజీ సర్పంచ్ కుక్కా అంజన్ రావు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి

**తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్ 11 :**చేసిన అభివృద్ధి పనులే గ్రామ పంచాయితీ సర్పంచ్ గా మమ్ములను గెలిపిస్తాయని మాజీ సర్పంచ్ కుక్కా అంజన్ రావు, సర్పంచ్ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి అన్నారు. మండలం లో రఘునాధ గూడెం గ్రామపంచాయతీలో మహాకూటమి టిడిపి, జనసేన, కాంగ్రెస్ బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి పోటీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుక్క అంజన్ రావు, సర్పంచ్ అభ్యర్థి కుక్కా వరలక్ష్మి మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసానని అభివృద్ధి పనులే మమ్ములను గెలిపిస్తాయని అన్నారు. సండ్ర సహకారంతో ఇళ్ళు లేని నిరుపేదలకు కెసిఆర్ ప్రభుత్వంలో 40 డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వటం జరిగిందని అన్నారు. 25 లక్షలతో రైతు వేదిక,25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 12 లక్షలతో క్రిమిటోరియ, ఎస్సీ కాలనీకి 36 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని అన్నారు. గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు సుమారు కోటి రూపాయలతో ఏర్పాటు చేశామని, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధి పనులు చేసానని అన్నారు. నాలుగున్నర లక్షల రూపాయలతో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశామని, క్రీడా ప్రాంగణం, డంపింగ్ సెట్ 2.60 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు చేపట్టామని అన్నారు. పిల్లల చదువులను దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్తు గ్రామ ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలకు ఐదున్నర కుంటల స్థలం సొంత డబ్బులతో కొనుగోలు చేసి ఇచ్చానని అన్నారు. కరోనా కష్టకాలంలో గ్రామ సర్పంచ్ గా పార్టీలకతీతంగా ఎంతో కష్టపడి పనిచేసానని గుర్తు చేశారు. మా గ్రామంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు కొత్తగా చేసింది ఏమీ లేదని అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నా సతీమణి వరలక్ష్మి పోటీ చేస్తుందని ఉంగరం గుర్తుపై ఓటు వేసి మమ్మల్ని ఆదరించి గెలిపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు. గ్రామ సర్పంచిగా ఎన్నికైన వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, స్మశాన వాటిక రోడ్డు నిర్మాణం చేపడతానని, మిగిలిన ఇంటర్నల్ రోడ్లు 25 లక్షలతో పనులు చేపడతానని, పంచాయతీ నిధులతో డబుల్ బెడ్ రూములలో సీసీ రోడ్డు లు ఏర్పాటు చేస్తానని పలు హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావేటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ చల్లగొండ వెంకటేశ్వరరావు, పడిశాల రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి నరసింహారావు, కుక్క అంజయ్య, పాశం నాగేశ్వరావు, శీలం కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్కే సలీం, ఈడే కృష్ణయ్య పలువురు పాల్గొన్నారు.

# రోహిత్, విరాట్‌కు గంభీర్ ఆ క్రెడిట్ ఇవ్వలేదు

### - మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శ

స్వదేశంలో సౌతాఫ్రికాతో భారత్ ఇటీవల వన్డే సిరీస్ నెగ్గడంలో స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించారు. రోహిత్ శర్మ మూడు మ్యాచ్‌ల్లో రెండు హాఫ్ సెంచరీలతో మెరిస్తే, విరాట్ ఏకంగా రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ బాది సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాంటిది సిరీస్ విజయం తర్వాత ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఇద్దరి గురించి ప్రస్తావించలేదని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అలాగే గంభీర్ వాళ్లకు దక్కాల్సిన క్రెడిట్ ఇవ్వలేదని ఉతప్ప విమర్శించాడు. "సౌతాఫ్రికా వన్డే సిరీస్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ క్రెడిట్ ఇవ్వడం నేనైతే చూడలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సిరీస్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. తమ ఫామ్‌పై వస్తున్న సందేహాలకు ఈ ప్రదర్శనతో చెక్ పెట్టి అందరి నోళ్లు మూయించారు. అలాగే తాము ఫామ్‌లో ఉంటే టీమ్ఇండియాకు ఎంత చేయగలరో అంత చేసి చూపించారు. అలాంటిది గంభీర్ వాళ్ల గురించి మాట్లాడకపోవడం మాత్రం విచిత్రంగా ఉంది" అని ఉతప్ప తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు. అయితే రోహిత్, విరాట్‌కు హెడ్‌కోచ్ గంభీర్‌తో ఇప్పటికే విభేదాలు ఉన్నాయని ప్రచారం సాగుతున్న వేళ ఉతప్ప వ్యాఖ్యలు పుకార్లకు బలం చేకూరుస్తున్నాయి. 'నిజంగానే సీనియర్లు గంభీర్ పట్టించుకోవడం లేదా' అన్న సందేహాలు క్రికెట్ అభిమానుల్లో కలుగుతున్నాయి. ఇక గతేడాది టీ20 వరల్డ్‌కప్ నెగ్గిన అనంతరమే రో-కో పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే గంభీర్ ఒత్తిడి వల్లే ఈ ఇద్దరూ టెస్టులకు గుడ్ బై చెప్పారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ




సంచలనం సృష్టించాడు. ఈ సిరీస్‌లో హిట్‌మ్యాన్ 101 సగటుతో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో రోహిత్‌కు ఈ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఇక ఇప్పటిదాకా రోహిత్ శర్మ 279 వన్డేల్లో 271 ఇన్నింగ్స్‌లలో 11,516 పరుగులు చేశాడు. ఇందులో వాటిలో 33 సెంచరీలు, 61 అర్ధ సెంచరీలు ఉన్నాయి.మరోవైపు, విరాట్ భారత్‌లో ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సహా 302 పరుగులు సాధించి ఔరా అనిపించాడు. రాంచీలో 135 పరుగులు, రాయ్‌పూర్‌లో 102 పరుగులు, విశాఖపట్నంలో 65 పరుగులు చేశాడు. దీంతో విరాట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఓవరాల్‌గా విరాట్ 308 వన్డేల్లో 296 ఇన్నింగ్స్‌ల్లో 14,557 పరుగులు చేశాడు. ఇందులో 53 సెంచరీలు, 76 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు బ్రాంజ్ మెడల్



2025 పురుషుల జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు బ్రాంజ్ మెడల్ దక్కింది. రీసెంట్‌గా ఈ టోర్నీలో సెమీఫైనల్‌లో ఓడిన భారత్, తాజాగా మూడో స్థానం కోసం అర్జెంటినాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో అర్జెంటినాపై ఆధిపత్యం సాధించిన భారత్ 4-2 తేడాతో నెగ్గి, బ్రాంజ్ మెడల్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో అదరగొట్టిన అన్‌మోల్ ఎక్కాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.భారత జట్టులో అంకిత్ పాల్, మన్మీత్ సింగ్, శ్రద నంద్ తివారీ, అన్‌మోల్ ఎక్కా తలో ఒక గోల్ సాధించారు. అర్జెంటీనా తరఫున నికోలస్ రోడ్రిగ్జ్, శాంటియాగో ఫెర్నాండెజ్ గోల్స్ చేశారు. దీంతో భారత్ 4-2 తేడాతో నెగ్గి టోర్నీని మూడో స్థానంతో ముగించింది. అయితే ఈ టోర్నీ చరిత్రలో భారత్ మూడో స్థానంలో నిలవడం ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ టోర్నీలో మురీడో స్థానంలో నిలిచిన భారత్‌కు హాకీ ఇండియా క్యాష్ రివార్డ్ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో అధికారికంగా అనౌన్స్ చేసింది. దీంతో ఒక్కో ప్లేయర్‌కు రూ.5 లక్షల నజరానా అందనుంది. అలాగే సపోర్టింగ్ స్టాఫ్‌లోని ఒక్కొక్కరికి రూ.2.5 లక్షలు ఇవ్వనున్నారు. కాగా, భారత్ చివరిసారిగా 2016లో జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో విజేతగా నిలిచింది. ఆ తర్వాత 2021, 2022 ఎడిషన్లలో నాలుగో స్థానానికే పరిమితం అయ్యింది. ఈసారి టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్ రీసెంట్‌గా సెమీఫైనల్‌లో 1- 5 తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ జర్మనీ చేతిలో ఓడింది. ఇక ఈ టోర్నీలో భారత్ 2001, 2016లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది.కాగా, ఈ టోర్నీలో జర్మనీ ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం స్పెయిన్‌తో జరిగిన ఫైనల్‌లో జర్మనీ షూటౌట్‌లో 3- 2తో నెగ్గి విజేతగా అవతరించింది. ఫైనల్ మ్యాచ్‌లో నిర్ణీత సమయం ముగిసే సమయానికి స్కోర్లు 1- 1తో సమం అయ్యాయి. దీంతో మ్యాచ్ షూటౌట్ రౌండ్‌కు వెళ్లింది. ఇందులో డిఫెండింగ్ ఛాంపియన్ స్పెయిన్‌పై జర్మనీనే నెగ్గింది. కాగా, జూనియర్ హాకీ ప్రపంచకప్ నెగ్గడం జర్మనీకి ఇది ఎనిమిదోసారి కావడం విశేషం. ఇక గత ఎడిషన్‌లోనూ ఛాంపియన్‌గా నిలిచిన జర్మనీ, ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగింది. ఫైనల్‌లో అద్భుతంగా పోరాడినప్పటికీ స్పెయిన్ రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# ఐపీఎల్ వేలంలో తొలిసారి శ్రేయాస్ అయ్యర్..



ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న ఈ వేలంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకోనుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తొలిసారిగా వేలంపాటలో పాల్గొననున్నాడు. సాధారణంగా జట్టు యజమానులు, కోచ్‌లు వేలంలో పాల్గొంటారు. కానీ, ఈసారి కెప్టెన్ అయ్యర్ స్వయంగా వేలం టేబుల్ వద్ద కనిపించనున్నాడు.పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఈ వేలానికి దూరంగా ఉండనున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌కు కామెంటేటర్‌గా రికీ పాంటింగ్ వ్యవహరిస్తున్నాడు. ఈ బిజీ షెడ్యూల్ కారణంగా ఆయన అబుదాబికి రాలేకపోతున్నాడు. అందుకే, జట్టు బాధ్యతలను సమన్వయం చేసుకునేందుకు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వేలంలో పాల్గొననున్నాడు. మరోవైపు, శ్రేయాస్ అయ్యర్ ప్రస్తుతం గాయం కారణంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుండగా క్యాచ్ పట్టే క్రమంలో అతని పక్కటెముకలకు గాయమైంది. దీనికి శస్త్రచికిత్స కూడా జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్న అయ్యర్, జనవరి 2026లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్ ద్వారా మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఖాళీ సమయం ఉండటం వల్ల ఆయన వేలానికి హాజరవుతున్నాడు.పంజాబ్ కింగ్స్ జట్టు ఇప్పటికే సమతుల్యంగా ఉంది. ఈ మినీ వేలంలో వారు కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్దగా కొనుగోళ్లు లేకపోవడంతో కోచ్ లేకుండానే, కెప్టెన్, ఇతర సిబ్బందితో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని పంజాబ్ యాజమాన్యం భావిస్తోంది.గతంలో రిషబ్ పంత్ కూడా ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఇలాగే వేలంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఇప్పుడు అయ్యర్ కూడా అదే బాటలో నడుస్తూ, తన జట్టు కూర్పులో కీలక పాత్ర పోషించనున్నాడు.

# తుది జట్టులో మార్పులు చేయలేదు

### • సూర్యకుమార్ యాదవ్

సౌతాఫ్రికాతో రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ముల్లన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సూర్యకుమార్ యాదవ్ మరో ఆలోచన లేకుండా ఛేజింగ్‌కు మొగ్గు చూపాడు. డ్యూ ఫ్యాక్టర్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. డ్యూ పరిస్థితుల్లో ముందుగా బౌలింగ్ చేయడం మంచి ఆప్షన్ అని తెలిపాడు.'మేం ముందుగా బౌలింగ్ చేస్తున్నాం. డ్యూ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ముందుగా బౌలింగ్ చేయడం మంచి ఆప్షన్. ఇదో అద్భుతమైన మైదానం. ఇక్కడ తొలి పురుషుల మ్యాచ్ జరుగుతుంది. ఎంతో ఉత్సాహంగా ఉంది. మా కుర్రాళ్లు బాధ్యతతో ఆడటం చాలా ముఖ్యం. గత మ్యాచ్‌లో 175 మంచి స్కోర్. మా బౌలర్లు కూడా అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు.




హార్దిక్ పాండ్యాతో జట్టు సమతూకంగా ఉంటుంది. అతను కూల్‌గా ఆడటం, బౌలింగ్ చేయడం జట్టుకు కీలకం. మేం విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని ఎయిడెన్ మార్క్‌రమ్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. వికెట్ చాలా బాగుంది. భారీ స్కోర్ చేసి భారత్‌పై ఒత్తిడి తేవాలనుకుంటున్నాం. ప్రతీ మ్యాచ్ ఓ గుణపాఠమే. కొన్నిసార్లు మనకు కలిసిరాదు. ఈ పిచ్ గురించి కొన్ని ఓవర్ల తర్వాత మాకు ఫీడ్‌బ్యాక్ వస్తుంది. మేం భారీ లక్ష్యాన్ని నమోదు చేయాలనుకుంటున్నాం. మా జట్టులో మూడు మార్పులు చేశాం. రీజా, లిండే, బార్ట్‌మాన్ జట్టులోకి వచ్చారు.'అని మార్క్‌రమ్ చెప్పుకొచ్చాడు.

# నేటి నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం

### - భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం

యూఏఈ వేదికగా నేటిఅండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు. నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా షెడ్యూల్ ఏమిటో, దాయాది దేశంతో ఎప్పుడు తలపడుతుందో




తెలుసుకుందాం.

అండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు.

## 'అఖండ 2' సినిమాకు తెలంగాణ హైకోర్టు షాక్... టికెట్ రేట్ల పెంపు జీవో రద్దు



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' చిత్రానికి విడుదల ముందు ఊహించని షాక్ తగిలింది. తెలంగాణలో ఈ సినిమా ప్రీమియర్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్లు ప్రారంభం కానుండగా ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే, 'అఖండ 2' సినిమాకు ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం, టికెట్ ధరలు పెంచుకోవడానికి వీలు కల్పించడాన్ని సవాలు చేస్తూ అడ్వకేట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టులో లంచ్-మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రభుత్వ జీవోను తక్షణమే నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర హోంశాఖ, చిత్ర నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన ఈ భారీ యాక్షన్ చిత్రం రేపు (డిసెంబర్ 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ రాత్రికి ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడి పాత్ర పోషించారు.తాజా కోర్టు ఆదేశాలతో ఇవాళ రాత్రి జరగాల్సిన ప్రీమియర్ షోలపై గందరగోళం నెలకొంది. టికెట్ ధరల విషయంలోనూ సందిగ్ధత ఏర్పడటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

## ఓటీటీలోకి వచ్చేసిన '12ఏ రైల్వే కాలనీ'

విలక్షణ నటనతో ఆకట్టుకుంటున్న నటుడు అల్లరి నరేశ్ నటించిన తాజా చిత్రం '12ఏ రైల్వే కాలనీ'. నవంబర్ 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తూ హఠాత్తుగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఈ చిత్రం ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాలకే డిజిటల్ ప్రీమియర్ కావడం గమనార్హం. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అల్లరి నరేశ్‌కు జోడీగా కామాక్షి భాస్కర్ల నటించారు. సీనియర్ నటుడు సాయికుమార్, గెటప్ శ్రీను, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో అల్లరి నరేశ్ మరోసారి తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇక కథ విషయానికొస్తే.. వరంగల్ రైల్వే కాలనీలో నివసించే అనాథ కార్తీక్ (అల్లరి నరేశ్), స్థానిక రాజకీయ నాయకుడికి నమ్మినబంటుగా ఉంటాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లో ఆరాధన (కామాక్షి భాస్కర్ల)ను చూసి ప్రేమలో పడతాడు. అయితే ఆరాధన ఎవరు? ఆమె గతం ఏమిటి? ఆమె తన భార్య అంటూ కథలోకి ప్రవేశించిన జయదేవ్ షిండే ఎవరు? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా సాగుతుంది.




## తెలుగు తెరపై విరిసే మరో మలయాళ బ్యూటీ!




తెలుగు తెర ఎప్పటికప్పుడు కొత్త కథానాయికలను పరిచయం చేయడానికి ఉత్సాహాన్ని కనబరుస్తూ ఉంటుంది. కొత్త బ్యూటీలను ఆదరించడానికి ఇక్కడి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. ఒకప్పుడు ఇక్కడి సిల్వర్ స్క్రీన్ పై ముంబై భామల హవా కొనసాగినప్పటికీ, ఆ తరువాత కాలంలో మలయాళ భామలు తమ జోరును కొనసాగిస్తూ వచ్చారు. ఇప్పటికీ ఇక్కడ వారి దూకుడే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మరో అమ్మాయి మలయాళం నుంచి దిగిపోయింది. ఆ బ్యూటీ పేరే అనశ్వర రాజన్. అనశ్వర రాజన్ .. మలయాళంలో .. అక్కడి యూత్ లో ఇప్పుడు విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. అనశ్వరలో ఏదో తెలియని ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుంది. అందుకు సహజమైన ఆమె అభినయం కూడా తోడవడం .. సక్సెస్ లు వచ్చిపడటంతో బిజీగా మారిపోయింది. మలయాళంలో వచ్చిన 'నెరు' .. 'రేఖాచిత్రం' వంటి చిత్రాలు ఆమె నటనకి అద్దం పడతాయి. మోహన్ లాల్ వంటి గొప్ప నటుడితో ప్రశంసలు అందుకోవడం అనశ్వర ప్రతిభకు నిదర్శనం అనే చెప్పాలి. మలయాళంలో ఇప్పుడు అనశ్వరకి విపరీతమైన క్రేజ్ ఉంది. అక్కడి సినిమాలను లైన్లో పెడుతూనే, ఆమె తెలుగు .. తమిళ .. హిందీ సినిమాలు చేయడానికి ఆసక్తిని కనబరుస్తూ ఉండటం విశేషం. తెలుగులో ఆమె చేసిన 'ఛాంపియన్' సినిమా ఈ నెల 25వ తేదీన థియేటర్లకు రానుంది. శ్రీకాంత్ తనయుడు రోషన్ జోడీగా ఆమె పరిచయమవుతూ ఉండటం విశేషం. ఈ సినిమా హిట్ అయితే అనశ్వర ఇక్కడ మరిన్ని సినిమాలు చేసే ఛాన్స్ ఉంది. ఓటీటీ సినిమాల ద్వారా అనశ్వర అభిమానులుగా మారిపోయిన ఇక్కడి కుర్రాళ్లంతా ఈ సినిమా కోసమే వెయిట్ చేస్తున్నారు.

## సూర్య సినిమా సమ్మర్ కి షిఫ్ట్..

కోలీవుడ్ స్టార్ సూర్య ఆర్ జె.బాలాజీ కాంబినేషన్ లో వస్తున్న సినిమా కరుప్పు. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ సినిమా అసలైతే లాస్ట్ దసరాకే రిలీజ్ అనుకున్నారు కానీ సినిమాను రిలీజ్ చేయలేదు. అక్టోబర్ మిస్సైనా నవంబర్, డిసెంబర్ లో రిలీజ్ ఉంటుందని అనుకోగా తమ్ముడి సినిమా వా వాతియార్ ఉందని సూర్య తన సినిమా రిలీజ్ చేయలేదు. చూస్తుంటే సినిమా నెక్స్ట్ ఇయర్ సమ్మర్ కి వాయిదా పడినట్టే అని తెలుస్తుంది. కరుప్పు సినిమాలో సూర్య చాలా రోజుల తర్వాత ఒక మాస్ రోల్ చేశారు. %ూశ్రీంశీ =ఝుం% – 'పెద్ది' డేట్ మిస్సయితే.. ప్లాన్ ఏంటీ? మాస్ యాంగిల్ లో సూర్యని చూడాలని.. ఆర్జే బాలాజీ తన డైరెక్షన్ లో చేస్తున్న మాస్ అటెంప్ట్ గా కరుప్పు వస్తుంది. సూర్యని మాస్ యాంగిల్ లో చూడాలని అనుకునే ఫ్యాన్స్ అందరికీ ఈ సినిమా నచ్చేస్తుందని అంటున్నారు. ఐతే సినిమాపై మంచి బజ్ ఉన్నా కూడా రిలీజ్ విషయంలో ఏర్పడుతున్న ఈ కన్ ఫ్యూజన్ సినిమా మీద ఏర్పడ్డ బజ్ తగ్గిస్తుంది. రిలీజ్ ఎప్పుడన్నది క్లారిటీ లేకుండా ఉండటం వల్ల ఫ్యాన్స్ లో ఆసక్తి తగ్గుతుంది. కరుప్పు సినిమా సూర్య నుంచి రాబోతున్న క్రేజీ మాస్ సినిమా అని తెలుస్తుంది. ఈ సినిమాలో సూర్య తన వింటేజ్ స్టైల్ లుక్ అండ్ యాక్టింగ్ తో అదరగొట్టేస్తారని అంటున్నారు. ఈమధ్య స్టార్స్ ని తమ వింటేజ్ లుక్ తో చూపించి ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందిస్తున్నారు. సో ఇప్పుడు అదే తరహాలో సూర్య కూడా కరుప్పుతో తన ఫ్యాన్స్ ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉన్న మమితా.. ఈ సినిమా తర్వాత తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో సినిమా చేస్తున్నాడు సూర్య. ఆ సినిమా కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సూర్య వెంకీ అట్లూరి కాంబినేషన్ సినిమాలో మమితా బైజు హీరోయిన్ గా నటిస్తుంది. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉన్న మమితా ఈసారి తెలుగు స్ట్రైట్ సినిమాతో ఆకట్టుకునేలా ఉంది. సూర్య కరుప్పు సమ్మర్ కి వాయిదా పడితే వెంకీ అట్లూరి సినిమా నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ లో వస్తుంది. సార్, లక్కీ భాస్కర్ తో సూపర్ హిట్ అందుకున్న వెంకీ ఈసారి సూర్యతో ఎలాంటి సినిమాతో వస్తాడా అన్న ఎగ్జైట్ మెంట్ ఆడియన్స్ లో ఉంది.కరుప్పు సినిమా ప్రమోషనల్ కంటెంట్ బాగానే ఉన్నా కూడా థియేట్రికల్ రన్ బిజినెస్ విషయంలో ఇంకా క్లారిటీ రాలేదని తెలుస్తుంది. సినిమాపై మాత్రం మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఆర్జే బాలీజి డైరెక్టర్ గా ఒక స్టార్ తో చేసిన కరుప్పు డైరెక్టర్ గా అతని గ్రాఫ్ పెంచేలా చేస్తుందని నమ్ముతున్నారు. కరుప్పు, వెంకీ అట్లూరి డైరెక్షన్ సినిమా ఈ రెండు సినిమాలతో సూర్య నెక్స్ట్ ఇయర్ ఫ్యాన్స్ ని ఎంటర్టైన్ చేయనున్నాడు.




## నాలుగు పతకాలతో గట్టి సమాధానం

టాలీవుడ్‌లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్‌లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించుకుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అసలు సిసలైన్గ ÷ౖటెర్‌గా నిలుస్తోంది.కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్‌తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్‌పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్‌లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్‌పై, వయసుపై, వర్కౌట్‌పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ప్రగతి మౌనంగా ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె, ట్రోలర్స్‌కు ఘాటు సమాధానం ఇచ్చింది. కానీ ట్రోలర్స్‌కి నేను సాధించిన ఈ పతకాలే అసలైన సమాధానం.'అంతేకాక, తన విజయాన్ని ఇండస్ట్రీకి చెందిన అందరు మహిళలకు అంకితం చేస్తున్నాను అని తెలిపింది. ఆమె మాటలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.





## దురంధర్‌పై హృతిక్ ప్రశంసలు



ఇటీవల విడుదలైన ధురంధర్ ప్రశంసలు అందుకుంటుంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు ఈ చిత్రంపై రివ్యూ ఇవ్వగా తాజాగా హృతిక్ రోషన్ దీని గురించి మాట్లాడారు. అయితే, ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తప్పుపడుతున్నారు. సినిమా చాలా బాగుందన్న హృతిక్ ఇందులో చూపించిన రాజకీయ అంశాలను తాను అంగీకరించనని అన్నారు. నాకు ఈ చిత్రం చాలా నచ్చింది. ఇంత గొప్ప కథను ప్రేక్షకులకు అందించినందుకు చిత్ర బృందానికి అభినందనలు. హృదయానికి హత్తుకునేలా దీన్ని తీర్చిదిద్దారు. కథను తెరకెక్కించిన విధానం మెప్పించింది. సినిమా అంటే ఇలా ఉండాలి అనిపించింది. ఇందులో చూపించిన రాజకీయపరమైన అంశాలను నేను అంగీకరించలేకపోతున్నా. కానీ, దర్శకులు కొన్ని విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి కాబట్టి అలా రూపొందించారని నేను భావిస్తున్నా. నేను ఈ చిత్రాన్ని ఆస్వాదించాను. దీనినుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని హృతిక్ అన్నారు. ఇప్పుడీ కామెంట్స్ విమర్శలకు దారితీస్తున్నాయి. ధురంధర్‌లో కేవలం పాకిస్థాన్ ఉగ్రవాదుల క్రూరత్వాన్ని చూపారని, వారి భయంకరమైన దాడులను చూపారని ఆ విషయాలను ఎందుకు అంగీకరించలేక పోతున్నారని నటుడిపై విమర్శలు కురిపిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్, మాధవన్, సంజయ్‌దత్, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా మరోవైపు కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రూ.180 కోట్లు వసూలు చేసింది. ఈ వారంలో రూ.200 కోట్లు వసూలు చేయవచ్చని అభిమానులు భావిస్తున్నారు.